# PART-I
## GENERAL KNOWLEDGE AND CURRENT AFFAIRS

C

1. క్రింది వక్తవ్యాలలో ఒకటి సరైంది.
   (1) పార్లమెంటు, రాష్ట్ర శాసన వ్యవస్థల (Legislatures) తో కలిసి భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతులను ఎన్నుకుంటుంది.
   (2) భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతులు పార్లమెంటుచే ఎన్నుకోబడతారు.
   (3) భారత ఉపరాష్ట్రపతిని పార్లమెంటు ఉభయ సభలు ఎన్నుకొంటాయి.
   (4) భారత ఉపరాష్ట్రపతిని రాజ్యసభ మాత్రమే ఎన్నుకుంటుంది.

2. ఆంధ్రప్రదేశ్ నుండి లోక్‌సభకు ఎన్నుకొనే పార్లమెంటు సభ్యుల సంఖ్య
   (1) 41
   (2) 60
   (3) 39
   (4) 42

3. ది వెర్నాక్యులర్ ప్రెస్ యాక్ట్, 1878 ని ప్రవేశపెట్టిన వాడు
   (1) లార్డ్ రిప్పన్
   (2) లార్డ్ లిట్టన్
   (3) లార్డ్ డల్హౌసీ
   (4) లార్డ్ డఫిరిన్

4. క్రింది వక్తవ్యాలలో ఒకటి సరైంది కాదు
   (1) పార్లమెంటు ఉభయసభలూ ఆమోదించనంత వరకు ఏ బిల్లూ చట్టం కాదు
   (2) ద్రవ్య బిల్లులు తప్ప తక్కిన అన్ని బిల్లులూ ముందుగా రాజ్యసభలో ప్రవేశపెట్టవచ్చు
   (3) ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానాలు లోక్‌సభలోనే ప్రవేశ పెట్టాలి, ఆమోదింప బడాలి
   (4) రాజ్యాంగాన్ని సవరించడం కోసం ప్రవేశపెట్టే బిల్లు లోక్‌సభలోనే ప్రారంభం కావాలి

5. కింది వాటిలో ఒకటి సరైంది కాదు
   (1) పార్లమెంటు పునసమావేశానికి ముందు రోజు నుండి ఆర్డినెన్సు చెల్లుబాటు కాదు.
   (2) పార్లమెంటు సెషన్‌లో లేని సమయంలో ఆర్డినెన్సు జారీ చేసే అధికారం భారత రాష్ట్రపతికి ఉంటుంది.
   (3) అన్ని ఆర్డినెన్సులనూ ఆమోదం కోసం ఉభయసభల ముందు పెట్టితీరాలి.
   (4) పార్లమెంటు పునసమావేశమైన తర్వాత అది ఆమోదించక పోయినట్లయితే పునసమావేశ ప్రారంభం నుండి ఆరు వారాల అనంతరం ఆర్డినెన్సు చెల్లుబాటు ఆగిపోతుంది.

www.sakshieducation.com

6. కింది వాటిలో ఒకటి సరైంది.

(1) స్ట్రాటో ఆవరణం, ట్రోపో ఆవరణాలను స్ట్రాటోపాస్ వేరుచేస్తుంది.

(2) స్ట్రాటో ఆవరణం, మెసో ఆవరణాలను స్ట్రాటో పాస్ వేరు చేస్తుంది.

(3) స్ట్రాటో ఆవరణం, ట్రోపో పాస్‌లను స్ట్రాటోపాస్ వేరు చేస్తుంది.

(4) స్ట్రాటో ఆవరణం, అయనో ఆవరణాలను స్ట్రాటో పాస్ వేరు చేస్తుంది.

7. కింది వానిలో ఒకదానిని చెర్నోజెమ్ (CHERNOZEM) గా వర్గీకరించవచ్చు.

(1) నల్లరేగడి నేల

(2) ఎర్రరేగడి నేల

(3) ఒండలి నేల

(4) పీట్ నేల

8. గిర్ వన్యప్రాణి జాతీయ ఉద్యానం (National Park) ఎక్కడ ఉంది.

(1) బీహార్

(2) ఛత్తీస్ గఢ్

(3) మేఘాలయలోని దక్షిణ గారో కొండలు

(4) గుజరాత్

9. వృద్ధుల జబ్బులు, వాటి చికిత్సకు సంబంధించిన అధ్యయనం

(1) హెపటాలజీ (2) జెరియాట్రిక్స్

(3) ఇమ్యునాలజీ (4) హెమటాలజీ

10. భారత జాతీయ కాంగ్రెస్ తొలి సమావేశం 1885 డిసెంబరులో ఎక్కడ జరిగింది

(1) అహ్మదాబాదు

(2) బొంబాయి

(3) సూరత్

(4) కలకత్తా

11. ఖిలాఫత్ ఉద్యమం వీరి నాయకత్వంలో ప్రారంభమైంది.

(1) మహమ్మద్ అలీ, షౌకత్ అలీ

(2) ఎం.ఏ. జిన్నా

(3) బద్రుద్దీన్ త్యాబ్జీ

(4) ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్

12. కింది వక్యాలలో ఒకటి సరైంది కాదు

(1) గీతారహస్యం, ఆర్కిటిక్ హోమ్ ఆఫ్ ది వేదాస్ అనే గ్రంథాలను బాలగంగాధర తిలక్ రచించాడు.

(2) మహరట్టా, కేసరి అనే వార్తాపత్రికలను బాల గంగాధర తిలక్ ప్రారంభించాడు.

(3) జస్టిస్ రానడే మార్గదర్శకత్వంలో బాలగంగాధర తిలక్ దక్కన్ ఎడ్యుకేషన్ సొసైటీ ని స్థాపించాడు.

(4) 1905 భారత జాతీయ కాంగ్రెసు సమావేశానికి బాల గంగాధర తిలక్ అధ్యక్షత వహించాడు.

www.sakshieducation.com

13. క్రీ.శ. 1929 జాతీయ కాంగ్రెస్ సమావేశంలో కాంగ్రెస్ 'పూర్ణ స్వరాజ్' లక్ష్యాన్ని అంగీకరించింది.

(1) సూరత్

(2) లాహోర్

(3) విజయవాడ

(4) లక్నో

14. 2001–2009 మధ్యకాలంలో జరిగిన లైసెన్సులు, స్పెక్ట్రం కేటాయింపులను పరిశీలించేందుకు భారత ప్రభుత్వం నియమించిన కమిటీలో సభ్యుడు

(1) జస్టిస్ (రిటైర్డ్) సంతోష్ హెగ్డే

(2) జస్టిస్ (రిటైర్డ్) శివరాజ్ పాటిల్

(3) జస్టిస్ (రిటైర్డ్) సుదర్శన్ రెడ్డి

(4) జస్టిస్ (రిటైర్డ్) ఎ.కె. గంగూలీ

15. అమెరికా సంయుక్త రాష్ట్రాల పార్లమెంటు

(1) కాంగ్రెస్

(2) నేషనల్ అసెంబ్లీ

(3) పీపుల్స్ అసెంబ్లీ

(4) నేషనల్ కాంగ్రెస్

16. ప్రస్తుత లోక్‌సభలో ప్రతిపక్ష నాయకులు

(1) శ్రీ యశ్వంత్ సిన్హా

(2) శ్రీమతి సుష్మా స్వరాజ్

(3) శ్రీ మురళీ మనోహర్ జోషి

(4) శ్రీ ఎల్.కె. అద్వానీ

17. 2011 లో వెస్టిండీస్‌తో టెస్ట్ మ్యాచ్‌లో సెంచరీ, ఐదు వికెట్లు సాధించిన మూడవ భారతీయ క్రికెట్ క్రీడాకారుడయ్యాడు. ఇతనికి ముందు ఇద్దరు భారతీయుల

(1) సచిన్ టెండూల్కర్, మొహమ్మద్ అజరుద్దీన్

(2) రోజర్ బిన్నీ, కపిల్‌దేవ్

(3) మొహీందర్ అమర్‌నాథ్, రవిశాస్త్రి

(4) వినూమన్కడ్, పాలీ ఉమ్రిగర్

18. కింది దేశం : రాజధాని కూర్పులో సరైంది

(1) మొరాకో : మొనాకో

(2) లిబియా : ట్రిపోలి

(3) బహ్రెయిన్ : దోహా

(4) ఇరాన్ : బాగ్దాద్

19. అంతర్జాతీయ ద్రవ్యనిధికి ప్రస్తుత మేనేజింగ్ డైరెక్టర్

(1) కామిల్ గట్

(2) డొమినిక్ స్ట్రాస్ కాన్

(3) జోస్ గ్రాజియానో డా సిల్వా

(4) క్రిస్టీన్ లగార్డ్

20. అమెరికా సైనికులు అతన్ని చంపినప్పుడు ఒసామా బిన్ లాడెన్ ఇక్కడ దాక్కొని ఉన్నాడు

(1) అబోటాబాద్

(2) పెషావర్

(3) వజీరిస్తాన్

(4) జలాలాబాద్

www.sakshieducation.com

## PART-II
## PERSPECTIVES IN EDUCATION

C

21. 'ఏ విద్య వల్ల సత్ప్రవర్తన రూపుదిద్దుకొంటుందో, మానసిక బలం పెరుగుతుందో, బుద్ధి కుశలత విస్తరిస్తుందో, తద్వారా వ్యక్తులు తమ కాళ్ళపై తాము నిలబడ గలుగుతారో, అట్టి విద్య మనకు కావాలి' - అని ప్రబోధించిన వారు
   (1) మహాత్మా గాంధీ
   (2) అరవిందుడు
   (3) రవీంద్రనాథ్ టాగోర్
   (4) స్వామి వివేకానందుడు

22. 'రాజ్యం - బలహీన వర్గాలు, ప్రత్యేకించి ఎస్.సి మరియు ఎస్.టి ల విద్యలో, ఆర్థికంగా వృద్ధి చేయుటలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి, వారిని సామాజిక అన్యాయం, అన్ని రకాల దోపిడీ నుండి రక్షించాలి' అని పేర్కొన్న రాజ్యాంగ అధికరణం
   (1) 16
   (2) 15
   (3) 46
   (4) 21

23. 'అందరికీ విద్య' పై జోమ్‌టిన్ లో ప్రపంచ సమావేశం ఏ సంవత్సరంలో జరిగింది
   (1) 2000
   (2) 1990
   (3) 2009
   (4) 1995

24. 'విహారాలు' దీనికి చెందిన విద్యాసంస్థలు
   (1) జైనమతం
   (2) వేద అధ్యయనం
   (3) హిందూమతం
   (4) బౌద్ధ అధ్యయనం

25. మధ్యయుగం నాటి 'మక్తాబులు' అనే విద్యాసంస్థలు ఇందుకు సంబంధించినవి
   (1) ముస్లిం పిల్లలకు ఎలిమెంటరీ విద్య
   (2) అందరి కోసం ఎలిమెంటరీ విద్య
   (3) ఉన్నత స్థాయిలో మతవిద్య
   (4) వృత్తి విద్య

26. బ్రిటిష్ కాలంలో భారతదేశంలోని ప్రతి ప్రావిన్స్ లో 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్' ను స్థాపించవలెనని ప్రతిపాదించినది.
   (1) హంటర్ కమీషన్, 1882
   (2) ఉడ్స్ డిస్పాచ్, 1854
   (3) లార్డ్ రిప్పన్
   (4) విలియం బెంటింక్, 1835

27. 'మన విద్యాయంత్రాంగంలో, మన సెకండరీ విద్య మిక్కిలి బలహీన బంధంగా ఉన్నది. దానిని వెంటనే సంస్కరించాలి', అని తెలిపినది
   (1) రాధాకృష్ణన్ యూనివర్సిటీ విద్యా కమీషన్
   (2) ముదలియార్ సెకండరీ విద్యా కమీషన్
   (3) తారాచంద్ కమిటి
   (4) కొఠారీ విద్యా కమీషన్

www.sakshieducation.com

28. జాతీయ విద్యా ప్రణాళిక చట్రం - 2005 కు సంబంధించి, ఈ క్రింది వానిలో నొకటి సరియైనది కాదు.

(1) దేశ ప్రజాస్వామిక స్వభావం పరిగణనలోకి తీసుకోవడం

(2) పాఠ్యప్రణాళికా భారాన్ని పరిగణనలోకి తీసుకోవడం

(3) ఆంగ్ల భాషకు తగినంత ప్రాధాన్యత ఇవ్వకుండుట

(4) పిల్లల అధ్యయనాన్ని మెరుగు పరచడంలో సమగ్ర దృక్పథాన్ని కల్గి ఉండటం

29. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించుటకు తోడ్పడే బోధనా మెళకువలలో ఒకటి.

(1) సహకార పని

(2) జట్టుపని

(3) ప్రశ్న మరియు సమాధాన మివ్వడం

(4) మేధో మథనం

30. ఒక సాంఘిక ఉప-వ్యవస్థగా, విద్య యొక్క ముఖ్య పాత్ర

(1) సమాజంలోని లోపాలను ఎత్తి చూపడం, సరిచేయడం

(2) రాబోయే తరాలకు సాంఘిక విలువలు అందించడం

(3) ప్రజలు శాంతియుత జీవనాన్ని గడుపుటకు తోడ్పడటం

(4) సమాజంలో ఆధునికరణను ప్రవేశ పెట్టడం

31. జాతీయ పాఠ్య ప్రణాళికా చట్రం - 2005 ప్రకారం, దేశంలోని వివిధ ప్రాంతాలలో పొల్చదగిన నాణ్యతను భరోసా ఇచ్చుటకు ఈ కింది వానిలో నొకటి అభిలషణీయమైన ఏర్పాటు

(1) కామన్ సిలబస్ (సాధారణ విషయ ప్రణాళిక)

(2) సాధారణ పాఠశాల వ్యవస్థ

(3) అన్ని రాష్ట్రాలలో హిందీని ఒక పాఠశాల విషయంగా చేయడం

(4) ఆంగ్ల భాషా బోధన కు ప్రాధాన్యత

32. ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యకు సంబంధించి విద్యా అభివృద్ధి సూచి (E. D. I.) ని మానవవనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ ఇటీవల రూపొందించింది. ఈ సూచిలో అగ్రభాగాన ఉన్న రాష్ట్రం

(1) కేరళ (2) ఢిల్లీ

(3) ఆంధ్రప్రదేశ్ (4) తమిళనాడు

33. దూరదర్శన్ మరియు ఇగ్నో (IGNOU) సంయుక్తంగా కలిగి ఉన్న విద్యా ఛానెల్

(1) మన టి.వి.

(2) జ్ఞాన దర్శన్

(3) నేషనల్ స్కూల్ ఛానెల్

(4) ఎడ్యుశాట్

34. తరగతిలో వైయక్తిక భేదాల జ్ఞానము, ఉపాధ్యాయునికి ఇందుకు ఉపయోగపడుతుంది.

(1) విద్యార్థుల ఇంటిపనిని మూల్యాంకనం చేయుటకు

(2) తరగతిలో క్రమశిక్షణను నిర్వహించుటకు

(3) తరగతిలో ఆవశ్యకమైన ఏర్పాట్లు చేసుకొనుటకు

(4) బోధనాభ్యసన కృత్యాల రూపకల్పనకు

www.sakshieducation.com

35. ఉచిత నిర్బంధ విద్యకు బాలల హక్కు చట్టం, 2009 – ఈ వయో సమూహపు పిల్లలకు వర్తిస్తుంది.

(1) 0-14 సం.

(2) 6-14 సం.

(3) 5-16 సం.

(4) 1-16 సం.

36. 'పని అనుభవాన్ని సాధారణ, వృత్తి విద్యల్లో సమైక్య భాగంగా చేర్చాలి', అని సిఫారసు చేసినది

(1) సెకండరీ ఎడ్యుకేషన్ కమీషన్

(2) కొఠారి కమీషన్, 1964–66

(3) హైయర్ ఎడ్యుకేషన్ కమీషన్

(4) జాకీర్ హుసేన్ బేసిక్ ఎడ్యుకేషన్ కమిటీ

37. 'రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్' (RMSA) లక్ష్యం :

(1) అందరికీ దిగువ సెకండరీ విద్య 2013 నాటికి; ఎగువ సెకండరీ విద్య 2017 నాటికి సాధించడం

(2) ప్రాథమిక హక్కుగా, అందరికీ సెకండరీ విద్య

(3) బాలికలందరికీ సెకండరీ విద్యను 2020 నాటికి అందించడం

(4) దిగువ సెకండరీ విద్య అందరికీ 2020 నాటికి అందించడం

38. సంస్కృతి కి సంబంధించి, విద్య యొక్క పాత్ర

(1) వృద్ధి పరచడం

(2) పరి రక్షించడం

(3) ఆధునికీకరణ

(4) పరి రక్షించుట, వృద్ధి పరచుట

39. కింది వానిలో ఉపాధ్యాయుని వృత్తిపరమైన అభివృద్ధి కానిది

(1) సమ్మిళిత విద్యకు సంబంధించిన కార్యశాలలకు హాజరగుట

(2) సెమినార్లకు హాజరగుట, పత్ర సమర్పణ చేయుట

(3) ప్రమోషన్ ద్వారా ఉన్నత స్థాయికి ఎదుగుట

(4) డైట్, ఎస్.సి.ఇ.ఆర్.టి వారి వృత్యంతర కార్యక్రమాలకు హాజరగుట

40. విద్యార్థుల ఈ అంశాన్ని గూర్చి శ్రద్ధ వహించేదే ఉత్తమ పాఠశాల

(1) మానసిక విద్య

(2) శారీరక విద్య

(3) సమగ్రాభివృద్ధి

(4) సాంఘిక విద్య

www.sakshieducation.com

**C**

41. 'Cut your coat according to your cloth' అన్న ఆంగ్ల సామెతకు తెలుగులో సన్నిహితమైన సామెత
(1) జేబులో ఉన్న డబ్బుల్ని బట్టి ఖర్చు పెట్టు
(2) నీ దగ్గరున్న గుడ్డను బట్టి చొక్కా కుట్టించుకో
(3) పిండికొద్దీ రొట్టె
(4) దొరికినంత బట్టతో కోటు కుట్టించుకో

42. మంచి అనువాదకుడికి
(1) లక్ష్యభాషాజ్ఞానం ఉంటే చాలు
(2) మూలభాషాపరిచయం ఉంటే చాలు
(3) మూలభాషా పరిచయం, లక్ష్యభాషాజ్ఞానం, విషయపరిజ్ఞానం మూడూ ఉండాలి
(4) విషయ పరిజ్ఞానం ఉంటే చాలు

43. తెలుగులో వాడుకలో ఉన్న రైలు, స్కూలు, కాఫీ అన్న ఆంగ్లపదాలు
(1) సాంస్కృతిక సంబంధ పదాలు
(2) నిత్యావసరాలకు సంబంధించిన పదాలు
(3) శాస్త్రపరిభాషా సంబంధ పదాలు
(4) పరిపాలనా సంబంధ పదాలు

44. తెలుగు మాట 'పేట'
(1) తమిళం నుండి తెచ్చుకున్న మాట
(2) సంస్కృతం నుండి తెచ్చుకున్న మాట
(3) ద్రావిడ వ్యుత్పత్తి ఉన్న స్వతంత్ర పదం
(4) కన్నడం నుండి తెచ్చుకున్న మాట

45. 'అనుమాన గతి నాకు మనసులో వర్తింపు' అన్నప్పుడు ప్రవరుడు ఉద్దేశించినది
(1) జనకుడు (2) అగ్ని
(3) ముదితాంత (4) సప్తర్షులు

46. 'పట్టి పెనువజేయు నద్దిరుగడి' అన్న అనువెంటి పాదంలోని యతి
(1) వర్గజ యతి (2) సరస యతి
(3) అఖండ యతి (4) ప్రాస యతి

47. అనుభూతి వాదంలోని ముఖ్య లక్షణం
(1) కళ సామాజిక ప్రయోజనం కోసం
(2) కళ కళ కోసమే
(3) ఆధ్యాత్మిక సందేశం ఇవ్వడం
(4) నైతిక విలువలను ప్రచారం చేయడం

48. 'వేదాంతులు జీవితాన్ని, ప్రకృతినీ అవగాహన చేసుకున్నారు; మేం లోకాన్ని, జీవితాన్ని, ప్రకృతినీ కూడా మారుస్తాము' అన్న శ్రీరంగం నారాయణ బాబు మాటలు దీనికి ప్రాతినిధ్యం వహిస్తాయి
(1) అభ్యుదయ కవిత
(2) దిగంబర కవిత
(3) విప్లవ కవిత
(4) భావ కవిత

49. జానపదోచ్చారణలో ఇలా జరుగుతుంది
(1) పదాది వకారం నిలుస్తుంది
(2) ఒత్తులు నిలుస్తాయి
(3) చకారం సకారం అవుతుంది
(4) మూర్ధన్య దంతమూలీయ భేదం నిలుస్తుంది

50. 'కాలం–గాలం', 'కాడి–కాద' లలో ఉన్న వర్ణభేదం
(1) ఏకైక వర్ణభేదం
(2) అనేక వర్ణభేదం
(3) స్పర్శ, ఊష్మ భేదం
(4) అల్ప ప్రాణ మహాప్రాణ భేదం

www.sakshieducation.com

51. నీవేతి ప్రాపు
   (1) లుక్సమాసం
   (2) అలుక్సమాసం
   (3) షష్ఠీ తత్పురుష
   (4) బహువ్రీహి

52. గంగోఘములో సంధి
   (1) సవర్ణదీర్ఘ సంధి
   (2) యణాదేశ సంధి
   (3) గుణ సంధి
   (4) వృద్ధి సంధి

53. 'తన కావ్యనాయకుడు దైన్యమున కెరగగ తానెంతగా నేడ్చినాడో' అన్న వాక్యంలో కవి ఉద్దేశించిన వ్యక్తి.
   (1) సోమశేఖరుడు
   (2) విద్యానాథుడు
   (3) విశ్వనాథుడు
   (4) శివరుద్రయ్య

54. వికృతి పదం
   (1) సుఖం
   (2) సెజ్జ
   (3) స్వర్గం
   (4) హస్తి

55. 'జీతాలు చాలక ఎన్జీవోలు సమ్మెచేశారు' అన్న వాక్యంలోని అసమాపక క్రియ
   (1) వ్యతిరేక క్త్వార్థకం
   (2) వ్యతిరేక శత్రర్థకం
   (3) వ్యతిరేక అనంతర్యార్థకం
   (4) వ్యతిరేక తుమున్నర్థకం

56. 'గుడ్డికన్ను మూసినా ఒకటే, తెరచినా ఒకటే' అన్న వాక్యంలోని అసమాపక క్రియ
   (1) శత్రర్థకం (2) క్త్వార్థకం
   (3) అప్యర్థకం (4) చేదర్థకం

57. 'ఆమె నోటితో మాట్లాడి నొసలుతో వెక్కిరిస్తుంది' అన్న వాక్యంలో 'తో' ప్రత్యయం ఏ అర్థంలో వచ్చింది
   (1) కరణార్థం
   (2) సహార్థం
   (3) గమ్యార్థం
   (4) రీత్యర్థం

58. వేద పురాణ కావ్యములు వరుసగా
   (1) కాంతా ప్రభు మిత్ర సమ్మితాలు
   (2) ప్రభు కాంతా మిత్ర సమ్మితాలు
   (3) ప్రభు మిత్ర కాంతా సమ్మితాలు
   (4) మిత్ర కాంతా ప్రభు సమ్మితాలు

59. విశిష్ట దృక్పథానికి మార్గదర్శకంగా కట్టమంచి రామలింగారెడ్డి రచించిన సాహిత్య విమర్శ గ్రంథం
   (1) కవిత్వతత్త్వ విచారము
   (2) అలంకార తత్త్వము
   (3) తెలుగులో కవితా విప్లవాల స్వరూపము
   (4) కవితత్త్వ విచార విమర్శనము

60. జలసూత్రం రుక్మిణీ నాథశాస్త్రి ఇలా ప్రసిద్ధుడయ్యాడు
   (1) ట్రాజెడీ శాస్త్రి
   (2) కామెడీ శాస్త్రి
   (3) ఎలజీ శాస్త్రి
   (4) పేరడీ శాస్త్రి

www.sakshieducation.com

61. ఉభయ వాక్ప్రౌఢికి శ్రీనాథుడు ప్రశంసించిన కవి

(1) నన్నయ

(2) తిక్కన

(3) భాస్కరుడు

(4) ఎఱ్ఱన

62. 'ఆతత సకల పురాతన భక్త గీతార్థ సమితియే మాతృక కాగ' పాల్కురికి సోమనాథుడు చేసిన రచన

(1) చెన్నమల్లు సీసములు

(2) పండితారాధ్య చరిత్ర

(3) వృషాధిప శతకము

(4) బసవ పురాణము

63. నాదువల్లభుండు నటుడింత నిక్కంబు
పెద్దవారి యట్ల పెన్నవారు
గానఁ బతుల విధము కాక యే శైలూషి
గానసంగ రాదు కంకభట్టు
అన్న తిక్కన గారి పద్యం ఆంధ్ర మహాభారతంలోని ఈ పర్వంలోనిది

(1) విరాట పర్వం

(2) స్త్రీ పర్వం

(3) భీష్మ పర్వం

(4) ఉద్యోగ పర్వం

64. మూలంలోని ఔచిత్యాన్ని ఆదరించి, అనౌచిత్యాన్ని పరిహరిస్తానని చెప్పుకున్న కవి

(1) నంది తిమ్మన

(2) శ్రీనాథుడు

(3) శ్రీకృష్ణ దేవరాయలు

(4) తెనాలి రామకృష్ణుడు

65. మనుచరిత్రకు మరోపేరు

(1) స్వారోచిష మనుసంభవము

(2) స్వాయంభువ మనుసంభవము

(3) చాక్షుష మనుసంభవము

(4) వైవస్వత మనుసంభవము

66. 'నీకుంగాని కవిత్వమెవ్వరికి నేనీనంచు మీఁదెత్తితిన్' అని చెప్పుకున్న శతకకర్త

(1) ధూర్జటి

(2) యథావాక్కుల అన్నమయ్య

(3) కంచెర్ల గోపన్న

(4) పాల్కురికి సోమన

67. విష్ణుచిత్తీయమనే నామాంతరం కలిగిన కావ్యం

(1) విప్రనారాయణ చరిత్ర

(2) ఆముక్త మాల్యద

(3) చిత్ర భారతము

(4) వైజయంతీ విలాసము

68. గుర్రం జాషువ ఈ కవితో కలిసి జంటకవి నౌదామనుకున్నాడు

(1) ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి

(2) దీపాల పిచ్చయ్య శాస్త్రి

(3) దివాకర్ల తిరుపతి శాస్త్రి

(4) పిలకా గణపతి శాస్త్రి

69. విజయశ్రీ కావ్యంలో ఇతివృత్తం

(1) భారత సంబంధమైనది

(2) రామాయణ సంబంధమైనది

(3) ఉపనిషత్సంబంధమైనది

(4) భాగవత సంబంధమైనది

www.sakshieducation.com

70. మ్యూజింగ్స్ ప్రక్రియలో రచన చేసిన ప్రసిద్ధ రచయిత

(1) దేవులపల్లి కృష్ణశాస్త్రి

(2) కొడవటిగంటి కుటుంబరావు

(3) బుచ్చిబాబు

(4) గుడిపాటి వెంకటచలం

71. త్రిపురనేని గోపీచంద్ 'అసమర్థుని జీవయాత్ర' నవలలో నాయక పాత్ర

(1) సుబ్బయ్య

(2) సీతారామారావు

(3) ధర్మారావు

(4) దయానిధి

72. రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మగారి వ్యాస సంపుటులు

(1) నాటకోపన్యాసములు, సారస్వతాలోకము

(2) వ్యాసమంజరి, పంచమి

(3) సారస్వత నీరాజనము, వ్యాసవాహిని

(4) గౌతమీ వ్యాసములు, సాహిత్య దర్శనము

73. 'హెర్మిట్' కు అనువాదమైన రాయప్రోలు సుబ్బారావుగారి రచన

(1) స్నేహలత (2) తృణకంకణము

(3) అనుమతి (4) లలిత

74. చేమకూర వేంకటకవి 'రమాహేలా కలావాసమై' అన్న ప్రయోగానికి తాపీధర్మారావుగారు చెప్పిన అర్థం

(1) లక్ష్మీ సరస్వతులు కళలకు ఆటపట్టయి

(2) లక్ష్మీదేవి యొక్క విలాసమనే విద్యకు ఆటపట్టయి

(3) లక్ష్మీపార్వతీ సరస్వతులకు పుట్టినిల్లయి

(4) లక్ష్మీ పార్వతుల విలాసానికి ఉనికి పట్టయి

75. 'ధారుణీపతి పాలన దండమెపుడు
నీ హలంబుకన్నను భార్గవీయమగునె' అని కర్షకుని
కీర్తించిన కవి

(1) దువ్వూరి రామిరెడ్డి

(2) తుమ్మల సీతారామమూర్తి

(3) కట్టమంచి రామలింగారెడ్డి

(4) జంధ్యాల పాపయ్యశాస్త్రి

76. మునిమాణిక్యం నరసింహారావుగారి 'దీక్షితులు' నవలకు స్ఫూర్తి

(1) నాయని సుబ్బారావు

(2) విశ్వనాథ సత్యనారాయణ

(3) అడవి బాపిరాజు

(4) చింతా దీక్షితులు

77. 'కల్లమొకటి పూని గడ గడ చదివిన
లోనియర్థమెట్లు తానెఱుంగు
ఎఱుక మాలి చదువు వేటికో తెల్పరా' అన్న కవి

(1) బద్దెన

(2) వేమన

(3) కాసె సర్వప్ప

(4) కవి చౌడప్ప

78. 'తెలుగునాట భక్తిరసం తెప్పలుగా పారుతోంది
డ్రైనేజీ స్కీము లేక డేంజరుగా మారుతోంది'
అన్నకవి

(1) విజయ లక్ష్మి

(2) చెర బండ రాజు

(3) గజ్జెల మల్లారెడ్డి

(4) ముకురాల రామారెడ్డి

79. కందుకూరి వీరేశలింగంగారి 'సత్యరాజా పూర్వదేశ యాత్రలు' కు ఆధారమైన ఆంగ్లరచన

(1) గలివర్స్ ట్రావెల్స్

(2) డాన్ క్విక్జోట్

(3) కాంటర్బరీ టేల్స్

(4) పిల్‌గ్రిమ్స్ ప్రోగ్రెస్

80. 'ఘనుడా భూసురుడేగెనో నడుమ మార్గశ్రాంతుడై చిక్కెనో' అని సంశయాకులమైన బమ్మెర పోతన గారి పాత్ర

(1) రాధ

(2) సత్యభామ

(3) లక్షణ

(4) రుక్మిణి

81. సర్గం, ప్రతిసర్గం, వంశం, మన్వంతరం, వంశాను చరితం అనే ఐదు లక్షణాలుండే సాహిత్య ప్రక్రియ

(1) ప్రబంధం

(2) పురాణం

(3) మహా కావ్యం

(4) ఇతి హాసం

82. ఆధునిక కవిత్వంలో రాయప్రోలు సుబ్బారావు మొట్టమొదటగా లేవనెత్తిన ప్రణయ సిద్ధాంతం

(1) కరుణ విప్రలంభం

(2) కులపాలికా ప్రణయం

(3) విప్రలంభ శృంగారం

(4) అమలిన శృంగారం

83. '5, 3, 2 అనుక్త మాల్యద అటువెంది ద్విపద కత్తిగారు' లోని ధోరణి

(1) అధివాస్తవిక ధోరణి

(2) వాస్తవిక ధోరణి

(3) గణితార్కిక వాద ధోరణి

(4) క్యూబిజం

84. 'రః ప్రాపంచిక ఆచ్ఛాదనల్ని చీల్చుకొని కొత్తరక్తాన్ని ఇంజెక్టు చేయడాని కొస్తున్న' వీరి 'గుండెల్లోంచి ధైర్యంగా స్థయిర్యంగా దూసుకొచ్చిన కేకలు'

(1) అభ్యుదయ కవిత

(2) పైగంబర కవిత

(3) అకవిత

(4) దిగంబర కవిత

85. జానపద సాహిత్యానికి ప్రధాన లక్షణాలలో ఒకటి

(1) నిర్ణీత రచనా కాలికం

(2) అనామిక లేదా సాముహిక కర్తృత్వం

(3) లిఖిత రచన

(4) కృతక శైలి

86. 'అప్పగింతలపాటలు', 'అలుక పాటలు' ఏ జానపద శాఖకు చెందిన గేయాలు

(1) పారమార్థిక గేయాలు

(2) శ్రామిక గేయాలు

(3) స్త్రీల పాటలు

(4) బాల గేయాలు

www.sakshieducation.com

87. ఐదు నుండి పది అంకాల వరకు ఉండే దృశ్యరూపక భేదం

(1) నాటకం

(2) ఈహామృగం

(3) వీథి

(4) ప్రహసనం

88. ఆకాశ భాషణ రూపంలో ఉండే అర్థోపక్షేపకం

(1) మిశ్ర విష్కంభం

(2) శుద్ధ విష్కంభం

(3) చూలిక

(4) ప్రవేశకం

89. ప్రమేయము, సంగ్రహము, ఉపన్యాసము అని పిలువబడిన సాహిత్య ప్రక్రియ

(1) నవల (2) కథానిక

(3) వ్యాసం (4) వచన కావ్యం

90. 'ఏకాంశ వ్యగ్రమై స్వయం సమగ్రమైన కథాత్మక వచన ప్రక్రియ'

(1) ఎలిజీ

(2) ఖండ కావ్యం

(3) ఏకాంకిక

(4) కథానిక

91. గల్పిక ప్రధాన లక్షణం

(1) సుదీర్ఘమైన వర్ణన ఉండడం

(2) వ్యంగ్యంతో కూడిన ఒక కొసమెరుపు ఉండడం

(3) నిడివి ఎక్కువగా ఉండడం

(4) అనేకానేక సంఘటనలుండడం

92. వృత్తనియమం, సంఖ్యానియమం, మకుట నియమం కలిగిన రచన

(1) దండకం

(2) ప్రబంధం

(3) ఉదాహరణం

(4) శతకం

93. భగవన్నామ గుణాదికాలను కీర్తించే మాత్రాగణ బద్ధమైన రచన

(1) వచనం

(2) సంకీర్తన

(3) వారణమాల

(4) ఖండకావ్యం

94. సురవరం ప్రతాపరెడ్డిగారి 'రామాయణ రహస్యములు'

(1) రామాయణాన్ని చారిత్రక దృష్టితో విమర్శచేసిన గ్రంథం

(2) రామాయణాన్ని ఆధ్యాత్మికంగా విమర్శించిన గ్రంథం

(3) వచన రామాయణం

(4) శ్రీరాముని దైవత్వాన్ని నిరూపించే రచన

95. 'కవి యొక్క ఒక అవిస్పష్ట వాంఛాంకురము, ఒక అంతర్నిగూఢ తాపము ఒక చిన్న కావ్యములో ఉంటుదిసో' అది

(1) అభ్యుదయ కవిత్వం

(2) విప్లవ కవిత్వం

(3) భావకవిత్వం

(4) ఆధ్యాత్మిక కవిత్వం

www.sakshieducation.com

96. 'కవిత్వం ఒక ఆల్కెమీ, దాని రహస్యం కవికే తెలుసు కాళిదాసుకు తెలుసు, పెద్దనకు తెలుసు కృష్ణశాస్త్రికి తెలుసు, శ్రీశ్రీ కి తెలుసు' అన్న కవి
(1) దాశరథి
(2) బాలగంగాధర్ తిలక్
(3) బెల్లంకొండ రామదాసు
(4) అనిసెట్టి సుబ్బారావు

97. 'ఈ వంటింటి సామ్రాజ్యానికి మా అమ్మేరాణి అయినా, ఏనాడూ వంటింటి గిన్నెలన్నిటిపైనా మానాన్నపేరే' అన్న కవిత
(1) స్త్రీ వాద కవిత
(2) మైనారిటీ వాద కవిత
(3) భావకవిత
(4) దళిత వాద కవిత

98. 'ఎలాంటి సందర్భంలోనూ కూడా మీరు నిషిద్ధాక్షరి వెయ్యడం పెట్టుకోవద్దు' అని శ్రీపాద వారికి సలహా ఇచ్చినవారు
(1) వేంకటరామ శాస్త్రిగారు
(2) పురాణపండ మల్లయ్యశాస్త్రిగారు
(3) రామకృష్ణశాస్త్రి గారు
(4) పేరిపేరయ్యశాస్త్రిగారు

99. విశ్వనాథుని కావ్యనిర్వచనం
(1) రమణీయార్థ ప్రతిపాదక శబ్దః కావ్యం
(2) ఇష్టార్థ వ్యవచ్ఛిన్నా పదావళీ కావ్యం
(3) వాక్యం రసాత్మకం కావ్యం
(4) శబ్దార్థౌ సహితౌ కావ్యం

100. సర్వవిభక్తి ఉదాహరణలు
(1) ఉవిద, కస్తురి
(2) చందురుడు, అలుసము
(3) గోదుము, వదిన
(4) నత్తెము, నత్తెము

101. పదాదియకార లోపానికి ఉదాహరణలు
(1) అనము, అముదలు
(2) అక్కరము, ఇచ్చ
(3) ఉంగరం, జవ్వనం
(4) ఉసర, ఓలగము

102. తెలుగులో తాలవ్యీకరణం వల్ల ఏర్పడ్డ రూపాలు
(1) జొన్న, జారు
(2) చావు, మూలు
(3) చిలుక, చెవి
(4) కాకి, కుప్ప

103. 'ప్రాణసమానుండవైన చెలివి' అన్న శాసన ప్రయోగం
(1) నామవాచకం మీద ఉత్తమ పురుష ఏకవచన ప్రత్యయం చేరినది
(2) నామవాచకం మీద ప్రథమ పురుష ఏకవచన ప్రత్యయం చేరినది
(3) నామవాచకం మీద ప్రథమ పురుష బహువచన ప్రత్యయం చేరినది
(4) నామవాచకం మీద మధ్యమ పురుష ఏకవచన ప్రత్యయం చేరినది

www.sakshieducation.com

104. అర్థవ్యాకోచానికి ఉదాహరణలు

(1) ఛాందసుడు, దేవదాసి

(2) పీర, వస్తాదు

(3) చెంబు, అష్టకష్టాలు

(4) సూది, మర్యాద

105. దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి మహాప్రేయసి

(1) పత్నల

(2) శశికళ

(3) ఊర్వశి

(4) మధుర ప్రమీల

106. 'పిడుగు' అన్నమాటకు పర్యాయపదాలు

(1) నీటిదారి, ధరాధరము, అభ్రము

(2) అశని, వజ్రము, దంభోళి

(3) మేఘభూతి, వృష్టి, స్తనితము

(4) విద్యుల్లత, మెరుపుతీగ, మించు

107. శ్వాస నాద స్పర్శాలకు భేదం కలిగించేది

(1) పెదవుల ఆకారం

(2) అనునాసిక్యం

(3) స్థాన కరణాలు

(4) నాదతంత్రుల ప్రకంపనం

108. రెండు వ్యాపారాల్లో వైరుధ్యమున్నప్పుడు వాడే అసమాపక క్రియ

(1) అప్యర్థక క్రియ

(2) శత్రర్థక క్రియ

(3) తుమున్నర్థక క్రియ

(4) అనంతర్యార్థక క్రియ

109. దీని చేత మ్రింగుతారు కాబట్టి గొంతును ఇలా అంటారు

(1) కంధరం

(2) కంఠం

(3) గళం

(4) ఘటం

110. క్రీ.శ. 1100 పూర్వపు తెలుగు శాసనాలలో కనిపించే కర్మణి రూపాలు

(1) విడిచిన వసిష్ఠనూరు గద్యాణములు, సుఖంబుమనువారు

(2) పట్టం కట్టబడిన వాన్ఱు, అతని చేయంబడిన ధర్మువు

(3) దీనియెవ్వింబడ్డావతియును, మల్లందెత్తింపెగుడియు, మఠంబు

(4) నీకేమి పలయుదాని వేఁడికొమ్ము, ఎవ్వఁడేని రక్షింపువాని ధర్మువు

111. సాము (సగము), మోము(మొగము) లలో కనిపించే ధ్వని పరిణామం

(1) వర్ణసమీకరణం

(2) వర్ణవ్యత్యయం

(3) లోపదీర్ఘం

(4) వర్ణాగమం

112. 'వాడు ఈ పని చేయజాలడు' అన్న వాక్యం

(1) నిషేధార్థం

(2) సామర్థ్యార్థం

(3) అనుమత్యర్థం

(4) అసామర్థ్యార్థం

www.sakshieducation.com

113. 'అనిగెం కాయ', 'పుంటికూర' అన్నవి ఈ మాండలికానికి ఉదాహరణలు

(1) దక్షిణ మండలం

(2) పూర్వమండలం

(3) ఉత్తర మండలం

(4) మధ్యమండలం

114. 'రాజబింబాస్య రుక్మిణి తేజరిల్లె
సానబట్టిన మకరాంక శస్త్రమనగ' లో అలంకారం

(1) ఉత్ప్రేక్ష

(2) ఉపమ

(3) అర్థాంతరన్యాసం

(4) రూపకం

115. బహువ్రీహి సమాసానికి ఉదాహరణలు

(1) వేవెలుగు, ముక్కంటి

(2) పలివెలుగు, అక్కన్న

(3) ముప్పాతిక, పావరేడు

(4) మోటబరి, ముప్పిన్న

116. 'మేలుకొను', విజయంచేయు' అనే పదబంధాలు

(1) సమాసాలు

(2) శబ్దపల్లవాలు

(3) నామవాచకాలు

(4) ధాతువులు

117. 'సంప్రదానము' అన్న వ్యాకరణ పరిభాషకు అర్థం

(1) త్యాగోద్దేశ్యము

(2) ఉపయోగము

(3) అపాయము

(4) గ్రహణము

118. 'వెందొవ' ను విడదీస్తే

(1) తోవ + తోవ

(2) వెంగు + తోవ

(3) వెందు + ఒవ

(4) వెన్ను + తోవ

119. కందపద్యంలో వాడే గణాలు

(1) నల, గగ, మ, ర, త

(2) నల, నగ, భ, ర, త

(3) నల, గగ, భ, జ, స

(4) నల, నగ, సల, భ, ర

120. 'వాళ్ళ నలుగురిలో ఇతను మంచివాడు' అన్న వాక్యంలో 'లో' ప్రత్యయం బోధించే అర్థం

(1) అభివ్యాపకార్థం

(2) వైషయికార్థం

(3) ఔపశ్లేషికం

(4) నిర్ధారణార్థం

121. తెలుగు

(1) క్రియా మధ్యమ భాష

(2) క్రియాది భాష

(3) హలంతభాష

(4) క్రియాంత భాష

122. యతి, యాగము, యోగము, యుగము, అన్న మాటలు

(1) తత్సమాలు

(2) తద్భవాలు

(3) గ్రామ్యాలు

(4) దేశ్యాలు

www.sakshieducation.com

**123-128.** సూచన : కింది గద్యభాగం చదివి సరయిన సమాధానాలు గుర్తించండి.

మీరు రమ్యమైన సూర్యాస్తమయాన్నో, పొలంలో ఒక అందమైన చెట్టునో చూస్తారు. మొదట చూడగానే దాన్ని పూర్తిగా, సమగ్రంగా ఆనందిస్తారు; కానీ మళ్లీ దాని దగ్గరికి ఇంకోసారి ఆనందించాలని వెళతారు. మళ్ళీ ఆ ఆనందాన్ని అనుభవించాలనే కోరికతో వెనక్కి తిరిగి వెళ్లినప్పుడు ఏం జరుగుతుంది? ఆనందానుభవం ఉండదు. ఎందుచేతనంటే, నిన్నటి సూర్యాస్తమయం యొక్క జ్ఞాపకమే మిమ్మల్ని వెనక్కి తీసుకుపోయి బలవంతం చేసి తిరిగి ఆనందించమని ప్రోత్సహిస్తుంది. నిన్న ఆ జ్ఞాపకం లేదు. సహజ సిద్ధమైన ప్రశంస, ప్రత్యక్షానుభవం ఉన్నాయి. ఈనాడు, నిన్నటి అనుభవాన్ని తిరిగి పట్టుకోవాలనుకుంటున్నారు. అంటే మీకూ సూర్యాస్తమయానికీ మధ్య జ్ఞాపకం అడ్డొస్తుంది. అందువల్లనే ఆనందానుభవం లేదు. ఆ సౌందర్యానికి సంపన్నత కానీ, సంపూర్ణత కానీ లేదు. ఇంకొకటి – మీకో స్నేహితుడున్నాడు. అతను నిన్న మీతో ఏదో అన్నాడు, అవమానకరంగానో, ప్రశంసాపూర్వకంగానో, మీరు దాన్ని జ్ఞాపకం పెట్టుకున్నారు. ఆ జ్ఞాపకంతోనే మీరు ఆ స్నేహితుణ్ణి ఇవాళ కలుసు కుంటున్నారు. కానీ నిజంగా మీ స్నేహితుణ్ణి మీరు కలుసుకోవటం లేదు. మీతో నిన్నటి జ్ఞాపకాన్ని తీసుకెడుతున్నారు. అది మీ మధ్య అడ్డుగా నిలుస్తుంది. ఆ ప్రకారం మనల్ని మన చర్యల్నీ జ్ఞాపకంతో పూర్తిగా చుట్టేసుకుంటున్నాం. అందువల్లనే నవ్యతలేదు, స్వచ్ఛతలేదు, అందుచేత జ్ఞాపకం జీవితాన్ని అలసటగా, మందకొడిగా, శూన్యంగా చేస్తుంది. 'నేను, నాది' అనేది జ్ఞాపకం ద్వారా శక్తిమంతం అవుతూఉండడం వల్ల, మనం పరస్పరం వైరంతో జీవిస్తున్నాం. మస్తిష్కంలోని కార్యకలాపాల ద్వారా జ్ఞాపకం సజీవంగా ఉంటుంది కానీ మనం దానికి జీవం పోయకపోతే అది వాడిపోతుంది. వాస్తవిక విషయాలూ, సాంకేతిక విషయాల గురించి జ్ఞాపకం కచ్చితంగా అవసరం. కానీ మానసికంగా పదిలపరచబడుతున్న జ్ఞాపకం జీవితాన్ని అవగాహన చేసుకోవడానికీ, ఒకరితో ఒకరు కలిసి ఉండడానికీ వీల్లేకుండా హాని కలిగిస్తోంది.

**123.** మొదట రమ్యమైన సూర్యాస్తమయాన్నో, అందమైన చెట్టునో చూసినపుడు మీరిలా ఆనందిస్తారు.

(1) అసమగ్రంగా

(2) తెలిసీ తెలియనట్టు

(3) కొద్దిగా

(4) సమగ్రంగా

**124.** నిన్న లేనిదేమిటి?

(1) సహజ సిద్ధమైన ప్రశంస

(2) ప్రత్యక్షానుభవం

(3) ఆ జ్ఞాపకం

(4) కోరిక

125. ఏ నాడు మీరు తిరిగి పట్టుకోవాలను కుంటున్నదేమిటి?

(1) నిన్నటి జ్ఞాపకాన్ని

(2) నిన్నటి ఆనందాన్ని

(3) నిన్నటి కోరికను

(4) నిన్నటి అనుభవాన్ని

126. వర్తమానంలోని కార్యకలాపాల ద్వారా జ్ఞాపకం

(1) సజీవమవుతూ ఉంటుంది

(2) నిర్జీవమవుతూ ఉంటుంది

(3) నశిసిపోతూ ఉంటుంది

(4) పునరుజ్జీవమవుతూ ఉంటుంది.

127. మీ స్నేహితుణ్ణి మళ్ళీ కలుసుకోవడంలో లేనిదేమిటి?

(1) జ్ఞాపకం

(2) నవ్యత. స్వచ్ఛత

(3) అనుమానం

(4) ప్రశంస

128. జ్ఞాపకం ద్వారా శక్తిమంతమయ్యేదేమిటి?

(1) 'నేను, నాది' అనేది

(2) 'నీవు, మీది' అనేది

(3) 'నీవు, నాది' అనేది

(4) 'నేను, నీది' అనేది

www.sakshieducation.com

129. పునర్బలన అభ్యసనము నొక్కి చెప్పిన ఆధునిక బోధన ప్రవాహం
(1) బృంద బోధన
(2) కార్యక్రమ యుత బోధన
(3) కృత్యాధార బోధన
(4) సూక్ష్మ బోధన

130. 'డాల్టన్' అను బోధన పద్ధతిని మొదటగా అనుసరించిన వారు మరియు ఆ పద్ధతికే మరో వ్యవహార నామం
(1) మిస్. హెలెన్ పార్క్ హర్స్ట్ – నియోజనాల పద్ధతి
(2) డాల్టన్ – అభ్యాసన పద్ధతి
(3) బెంజమిన్ బ్లూమ్ – మూల్యాంకన పద్ధతి
(4) జాన్ డ్యూయీ – ఎత్తుగడల పద్ధతి

131. 'ఉదాహరణ పదవిశ్లేషణ, సూత్రీకరణ, అభ్యాస కృషి' అను బోధన క్రమాన్ని పాటించాల్సినది
(1) కథాబోధన సందర్భంలో
(2) పద్యబోధన సందర్భంలో
(3) గద్యబోధన సందర్భంలో
(4) వ్యాకరణ బోధన సందర్భంలో

132. విద్యాప్రణాళిక గుణాత్మకం అయ్యేది
(1) మూల్యాంకనాంశాలను నిర్దేశించినప్పుడు
(2) శిక్షణను విరివిగా ఇచ్చినప్పుడు
(3) బృంద బోధన చేసినప్పుడు
(4) పర్యవేక్షణాత్మక అధ్యయనం చేయించినప్పుడు

133. అంతర్గత మూల్య నిర్ధారణ కొన్ని సందర్భాల్లో ఉపాధ్యాయుల
(1) అపేక్షలకు, నిరపేక్షలకు లోనవుతుంది
(2) గుర్తింపునకు కారణమవుతుంది
(3) గౌరవభంగానికి కారణమవుతుంది
(4) అసంతృప్తికి కారణమవుతుంది

134. సమగ్ర మూల్యాంకనంలో విద్యార్థి అభ్యసించిన
(1) అంశాలతోబాటు వైయక్తిక అంశాలు పరీక్షకు లోనవుతాయి
(2) అంశాలతో బాటు ఇతరాంశాలు పరీక్షకు లోనవుతాయి
(3) అన్ని అంశాలు పరీక్షకు లోనవుతాయి
(4) అంశాలలో ఎంపిక చేసిన అంశాలే పరీక్షకు లోనవుతాయి

135. ఉపాధ్యాయులు తాము సిద్ధంచేసిన ప్రశ్నపత్రానికి అనుగుణంగా భారత్వ పట్టికతో బాటు సిద్ధంచేయాల్సినది
(1) మాదిరి సమాధాన పత్రం
(2) ఆధార గ్రంథ సూచి
(3) మార్కుల పట్టిక
(4) సమాధానాలు రాయడానికి సూచనలు

136. విద్యార్థుల సృజనాత్మక శక్తిని, ఆసక్తిని, అభిరుచులను వెలికి తీసి స్వయంకృషితో వారు తమ నైపుణ్యాలను పెంపొందించడానికి ఉపాధ్యాయులకు తోడ్పడే మూల్యాంకనా అనుబంధ సాధనం
(1) మౌఖిక కృత్యం
(2) లిఖిత కృత్యం
(3) నిర్దేశ్యం
(4) సామాజిక కృషి

www.sakshieducation.com

137. మౌఖిక భాషకు స్థిరత్వం కల్పించేది

(1) పఠనం (2) వాచికం
(3) శ్రవణం (4) లేఖనం

138. మొదట అనుస్వరంగా ఉండి క్రమంగా పరిణితి చెంది విస్పష్ట భావాన్ని వ్యక్తీకరించడానికి తోడ్పడినది.

(1) ధ్వని
(2) సంకేతం
(3) భాష
(4) హావభావం

139. వైయక్తిక విలువల నుండి సామాజిక విలువలు ఏర్పడుతాయి. ఈ సామాజిక విలువలనే

(1) కుటుంబ విలువలని కూడా అంటారు.
(2) సాంస్కృతిక విలువలని కూడా అంటారు.
(3) సమిష్టి విలువలని కూడా అంటారు.
(4) ప్రత్యేక విలువలని కూడా అంటారు.

140. 1980 లో తెలుగు అకాడమీ 'పరిపాలనా న్యాయపదకోశం' సిద్ధం చేసింది అంతకుముందే 1963 లో ఒక పారిభాషిక పదకోశం తయారైంది. ఈ పదకోశాన్ని సిద్ధం చేసినవారు.

(1) వందేమాతరం రామచంద్రరావు అధ్యక్షతన ఏర్పడిన కమిటీ
(2) అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షతన ఏర్పడిన కమిటీ
(3) వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షతన ఏర్పడిన కమిటీ
(4) ఆచార్య తూమాటి దోణప్ప అధ్యక్షతన ఏర్పడిన కమిటీ

141. బోధన కృత్యానికి ప్రాతిపదికలుగా, అధ్యాపనానికి సాక్ష్యాలుగా నిలిచే బోధన లక్ష్యాల సూక్ష్మరూపాలు

(1) స్పష్టీకరణాలు
(2) వాగ్రూప, లిఖిత రూప వ్యక్తీకరణాలు
(3) విశేష లక్ష్యాలు
(4) విస్తృత లక్ష్యాలు

142. భాషోపయోగం స్వయం అధ్యయనం, శబ్దజాలంలో అధికారం మున్నగు అంశాలను ఇముడ్చుకొన్నవి

(1) బోధన ఉద్దేశాలు
(2) బోధన లక్ష్యాలు
(3) పాఠబోధన లక్ష్యాలు
(4) కనీస అభ్యసనస్థాయిలు

143. పుట్టగానే శిశువు ఏడ్పుట

(1) స్తబ్ధ విన్యాసం
(2) చైతన్య విన్యాసం
(3) అభ్యసన విన్యాసం
(4) గ్రహణ విన్యాసం

144. విద్యార్థుల్లో భాషాభివృద్ధితో బాటు స్వయంకృషి, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను అలవరచగల పోటీ

(1) వక్తృత్వ పోటీ
(2) సంభాషణా పోటీ
(3) పద్యపఠన పోటీ
(4) వ్యాసరచన పోటీ

www.sakshieducation.com

**145.** నోటిలోని వాయువుకు కొంత ఒరిపిడి పెట్టడం వల్ల ఉచ్చరించే 'ఊష్మ'లను పేరుతో వ్యవహారంలో ఉన్న అక్షరాలు

(1) మ, య, ర, ల

(2) ప, జ, శ, ష

(3) ప, ఫ, బ, భ

(4) శ, ష, స, హ

**146.** 'స్పష్టత, సమత, వేగం, రీతి' లతో బాటు మంచి దస్తూరీకి ఉండాల్సిన మరో లక్షణం

(1) భావానుక్రమత

(2) దోషరాహిత్యత

(3) శైలి

(4) భంగిమ

**147.** 'ఋణం' అను మాటను 'రుణం' గా 'ఉలువలు' అను మాటను 'వులువలు' గా 'వీరయ్య' అను మాటను 'ఈరయ్య' గా పలికితే .... ఆ ఉచ్చారణ దోషం

(1) సమవేగరాహిత్యదోషం

(2) సమస్వర రాహిత్యదోషం

(3) ధ్వనులను తారుమారు చేయు దోషం

(4) వేగోచ్చారణ దోషం

**148.** గ్రంథాలయాలు, పఠనాలయాల్లో విజ్ఞానాన్ని వినోదాన్ని పెంచుకోవడానికి స్వయంకృషితో చేసే పఠనం

(1) ప్రకాశపఠనం

(2) విస్తారపఠనం

(3) మండూకప్లుతి పఠనం

(4) క్షుణ్ణపఠనం

**149.** పాఠ్యప్రణాళికలలోని అంశాల అమలుకు బాధ్యత వహించాల్సిన వ్యక్తి

(1) పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

(2) తరగతి ఉపాధ్యాయుడు

(3) జిల్లా విద్యాశాఖ అధికారి

(4) పాఠశాలల పర్యవేక్షణాధికారి

**150.** రాష్ట్రాల విద్యా ప్రణాళికలు ఒకే విధమైన ప్రమాణాలను సాధించడానికి జాతీయస్థాయిలో సూచించిన విద్యా ప్రణాళిక

(1) మౌలిక విద్యా ప్రణాళిక

(2) కనీస అభ్యసన ప్రణాళిక

(3) గరిష్ఠ విద్యా ప్రణాళిక

(4) విశిష్ట విద్యా ప్రణాళిక

**151.** భాషాసామగ్రి, భావ సామగ్రి, సాహిత్య సామగ్రి జాతీయాలు మున్నగు వాటి ఎంపికను దృష్టియందుంచు కోవాల్సిన సందర్భం

(1) సమగ్ర పాఠ్యపథక నిర్మాణ సందర్భం

(2) వార్షిక ప్రణాళిక రచన సందర్భం

(3) విశేషాంశాల అభ్యసన సందర్భం

(4) పాఠ్యపుస్తక నిర్మాణ సందర్భం

**152.** భాషకు సంబంధించిన పుస్తకాలలో భాషకు, సాహిత్యానికి, అనుభూతికి, నైపుణ్యాలకు ప్రాధాన్యత లభిస్తుంది ఐతే భాషేతర పుస్తకాల్లో ప్రాధాన్యత గలది

(1) పరిభాష

(2) పరికరాలు

(3) సమాజం

(4) విషయం

www.sakshieducation.com

153. భాషా ప్రయోగాలలో ప్రధానమైన పరికరం
(1) టేప్ రికార్డరు
(2) వినికిడి యంత్రం
(3) మీట
(4) శ్రవణ అర

154. విద్యార్థుల ఊహాలకు, అనుభవాలకు సృజనాత్మకతకు రూపమిచ్చేది
(1) విశేషసంచిక
(2) పాఠశాల పత్రిక
(3) అభినందన సంచిక
(4) వార్తా పత్రిక

155. భాషా నిర్మాణాన్ని, భాషా పరిణామాన్ని తులనాత్మకంగా, శాస్త్రీయంగా అధ్యయనం చేసే పరిజ్ఞానాన్ని ఉపాధ్యాయుల కందించే శాస్త్రం
(1) విద్యామనోవిజ్ఞాన శాస్త్రం
(2) తర్కశాస్త్రం
(3) విద్యాతత్వశాస్త్రం
(4) విద్యాసాంకేతిక శాస్త్రం

156. నల్లబల్ల, ఫ్లానెల్‌బల్ల, బులిటెన్ బల్ల, అయస్కాంతపు బల్ల మున్నగు ఉపకరణాలు
(1) బ్రెయిలీ ఉపకరణాలు
(2) ప్రక్షేపక ఉపకరణాలు
(3) దృశ్య ఉపకరణాలు
(4) శ్రవ్య ఉపకరణాలు

157. పద్యబోధన ప్రధాన లక్ష్యం – ఈ లక్ష్య సాధనకు అనుసరణీయమైన బోధన పద్ధతి
(1) అర్థ వివేచన – ప్రతిపదార్థ పద్ధతి
(2) రసానుభూతి – ప్రశంసాపద్ధతి
(3) సంస్కృతి – సంప్రదాయాలు – వివరణ పద్ధతి
(4) భాషాభిరుచి – తాత్పర్యపద్ధతి

158. పద్యబోధనలో అవసరమై గద్య బోధనలో అంతగా అవసరం లేని సోపానాలు
(1) పూర్వకథా పరిచయం – విద్యార్థి పఠనం
(2) అర్థ సంగ్రహణము – ఉపాధ్యాయుని ఆదర్శ పఠనం
(3) విశేషాంశాల పరిచయం – ఉపాధ్యాయుని ద్వితీయ పఠనం
(4) స్థూలార్థ సంగ్రహణము – ఉపాధ్యాయుని పునఃపఠనం

159. వ్యాకరణ నియమాలను చెప్పకుండా నిర్దిష్ట ప్రయోగాలను అభ్యాసం చేయిస్తూ ఆశించిన ప్రయోజనాలను సాధించగల వ్యాకరణ బోధన
(1) తులనాత్మక వ్యాకరణ బోధన
(2) నైమిత్తిక వ్యాకరణ బోధన
(3) ప్రాయోగిక వ్యాకరణ బోధన
(4) రూపాత్మక వ్యాకరణ బోధన

160. నేడు మనం 'వ్యాసం' అని పిలుస్తున్న దానిని పరవస్తు వేంకటరంగా చార్యులు ప్రమేయం అన్నారు. కందుకూరి వీరేశలింగం
(1) ప్రమేయం అన్నారు
(2) ఉపన్యాసం అన్నారు
(3) వ్యాసం అన్నారు
(4) ప్రబంధం అన్నారు



www.sakshieducation.com

C

Time : 2 Hours, 30 Minutes | Max. Marks : 160

సమయం : 2 గం॥ 30 ని॥ లు | గరిష్ఠ మార్కులు : 160

**Instructions to the candidates :**

అభ్యర్థులకు సూచనలు :

1. Write your Hall Ticket number in the box provided at the left side of the booklet immediately after receiving the Test Booklet.
పరీక్షా బుక్‌లెట్‌ను తీసుకొన్న వెంటనే బుక్‌లెట్ ఎడమవైపు భాగంలో ఉన్న బాక్సులో మీ హాల్ టికెట్ నెంబరు రాయాలి.
2. Check whether the Test Booklet contains as many pages as are printed on the top of this page.
ఈ పేజీ పై భాగంలో ముద్రించిన విధంగా పరీక్షా బుక్‌లెట్‌లో అన్ని పేజీలు ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలి.
3. Check whether all pages are printed properly. Do not remove any pages from the Test Booklet.
పరీక్షా బుక్‌లెట్‌లోని అన్ని పేజీల్లో ముద్రణ సరిగా ఉందో లేదో సరిచూసుకోవాలి. పరీక్షా బుక్‌లెట్ లోని ఏ ఒక్క పేజీని తీసివేయకూడదు.
4. Indicate your answers in the given OMR answer sheet only. Read the instructions given on both sides of the OMR answer sheet and follow them accordingly. Do not write the answers in the Test Booklet.
మీ సమాధానాలు ఇచ్చిన OMR సమాధాన పత్రంలోనే గుర్తించాలి. OMR సమాధాన పత్రానికి ఇరువైపుల ఇచ్చిన సూచనలను చదివి తదనుగుణంగా పాటించాలి. పరీక్షా బుక్‌లెట్‌లో సమాధానాలు రాయకూడదు.
5. This Test Booklet consists of 160 multiple choice questions. Answer all questions. Each question carries one (1) mark only.
ఈ పరీక్షా బుక్‌లెట్‌లో 160 బహుళైచ్ఛిక ప్రశ్నలున్నాయి. అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు (1) మాత్రమే ఉంటుంది.
6. Do not do any rough work in the Test Booklet. Use only the white paper provided at the end of the question booklet for rough work.
పరీక్షా బుక్‌లెట్‌లో ఎలాంటి చిత్తు పని చేయకూడదు. పరీక్షా బుక్‌లెట్ చివరలో ఇచ్చిన తెల్ల కాగితాన్ని మాత్రమే చిత్తు పనికై వినియోగించాలి.
7. After completion of the examination, hand over the OMR answer sheet to the Hall Superintendent without fail.
పరీక్ష పూర్తి అయిన వెంటనే OMR సమాధాన పత్రాన్ని హాలు సూపరింటెండెంట్‌కు తప్పని సరిగా అందజేయాలి.
8. Candidate will not be permitted to leave the examination hall till the completion of the stipulated examination time.
నిర్దేశించిన పరీక్షా సమయం పూర్తి కాకుండా పరీక్షా గదిని విడిచి వెళ్ళేందుకు అభ్యర్థిని అనుమతించరు.

www.sakshieducation.com